ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

# VIGNAN PATRIKA
# విజ్ఞాన్ పత్రిక

APTEL/2024/89102

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 113 | చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, | పేజీలు : 08, వెల రూ. 1/- | ఆదివారం - 24 - మే - 2026



2లో

## సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు

- అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే.. ఇదిగో 11 నిదర్శనాలు
- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని సభ
- వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన

# రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించాం

### వాళ్లే అదృష్టవంతులు.. నా వరకు నేను ఆహార నియమాలు పాటిస్తాను

- ★ చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★ ఆహారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటనన
- ★ ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- ★ నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు,
- ★ పచ్చదనం పెరిగాయని వివరణ




అమరావతి: “ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది” అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, మిగతా.. 2లో

## ట్రంప్‌పై ప్రతీకారం.. యుద్ధంలోకి ‘దున్నపోతు’ను లాగిన ఇరాన్!



2లో

- బంగ్లాదేశ్‌లో ట్రంప్ పోలికలతో దున్నపోతు అంటూ వైరల్
- దాన్ని షేర్ చేసిన రష్యాలోని ఇరాన్ ఎంబసీ
- ట్రంప్‌తో పోల్చినందుకు తిండి మానేసిందంటూ సెటైర్



## మహానాడు పండుగలా జరపాలి.. అందరం కలిసికట్టుగా పనిచేయాలి


- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- ‘స్త్రీ శక్తి మహానాడు’ థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా మిగతా.. 2లో

# తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ

### యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం

- ★ రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు
- ★ రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం
- ★ హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు
- ★ వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం



హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో



2లో

## ‘హైదరాబాద్ నగర పోలీస్’ మరో చారిత్రాత్మక ముందడుగు

- ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్
- అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్
- 10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం



## రైతుల ఆత్మహత్యలపై సర్కారు బుకాయింపు

- తీవ్ర సంక్షోభంలో పంట కొనుగోళ్లు
- ధాన్యం సేకరణపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి అండదండలు ఉండడంతోనే పోక్సో నిందితుడిని తొలుత అరెస్టు చేయలేదు: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో పంట కొనుగోళ్ల సంక్షోభం తీవ్రంగా ఉంటే.. దాన్ని పట్టించుకోకుండా ముఖ్యమంత్రితోపాటు మంత్రులంతా మిగతా.. 2లో

## చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం.. పేలుడు ధాటికి 82 మంది దుర్మరణం



2లో

- షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ప్రమాదం
- కార్బన్ మోనాక్సైడ్ లీకై పేలుడు
- మరికొందరు కార్మికుల పరిస్థితి విషమం
- విషవాయువు అలముకోవడంతో రెస్క్యూ సవాలు
- ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిగ్భ్రాంతి

# బాధ్యతగా పని చేయకపోతే ఎలా’..?

### పచ్చదనం పెంచేందుకు 2.5 కోట్ల విత్తన బంతులు

- అటవీశాఖ అధికారుల తీరుపై పవన్‌కల్యాణ్ ఆగ్రహం
- సజ్జల కుటుంబం ఆక్రమించుకున్న భూమిని వెనక్కి తీసుకొచ్చాం
- గ్రీన్ కవర్ 50 శాతం పెంచడానికి వారం రోజుల్లో ఏపీ గ్రీన్ సొసైటీ ఏర్పాటు చేయాలి



అమరావతి: ‘రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ ఉండాలనే లక్ష్యంతో చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకువెళ్లలేరా? మిగతా.. 2లో

# తెలంగాణలో భానుడి ఉగ్రరూపం..

### రానున్న నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలి

- వడదెబ్బతో 34 మంది మృతి
- తెలంగాణలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలులు
- వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 34 మంది మృతి
- కుమ్రం భీం జిల్లాలో రికార్డు స్థాయిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- 18 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం భానుడి భగభగలతో అగ్నిగుండంలా మారుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిప్పుల వర్షం కురుస్తుండగా, మిగతా.. 2లో

## ఒకవైపు ధరల వాత.. మరోవైపు కొరత భయాలు..?

### దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటించిన ఇండియన్ ఆయిల్



2లో

- కొన్ని రిటైల్ ఔట్‌లెట్లలోని సమస్యలు తాత్కాలికమేనని వెల్లడి
- పంటల సీజన్, ప్రైవేట్ బంకుల నుంచి కస్టమర్లు మారడమే డిమాండ్‌కు కారణమని వివరణ
- నేడు మళ్లీ పెరిగిన ఇంధన ధరలు
- అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదలే పెంపునకు కారణమని వెల్లడి

## మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు.. అమెరికా రావాలని ఆహ్వానం

- నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో
- భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ
- యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం



ఢిల్లీ: నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మిగతా.. 2లో

## టెలివిజన్

ఇది వైజ్ఞానిక యుగం
అద్భుతాలకు నిలయం
మానవుడు నిరంతర అన్వేషియై
తన మేధా శక్తితో ప్రకృతిని
జయించాలని తహతహలాడుతున్నాడు
ఈనాడు విజ్ఞాన శాస్త్రం అనేది
ప్రపంచాన్ని శాసిస్తుంది
అటువంటి విజ్ఞాన శాస్త్రం
మనిషికి అందించిన అద్భుతాలలో
టెలివిజన్ ఎంతో ముఖ్యమైనది
నిత్య జీవితంలో టెలివిజన్
ప్రయోజనం వర్ణనాతీతం
ఈనాడు మానవునికి ఆబాల గోపాలన్ని
అలరించే ఏకైక వినోద
విజ్ఞాన సాధనమే టెలివిజన్
ప్రపంచంలో నలుమూలలా జరిగే
విశేషాలను కళ్ళ ముందు ప్రత్యక్షంగా
టెలివిజన్ లో చూడగలుగుతున్నాం
వినోద విజ్ఞానాలు ప్రసాదించే
టెలివిజన్ ఒక అద్భుతసృష్టి.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## అధికార పార్టీ కనుసన్నల్లో నెల్లూరునగర డివిజన్ల అస్తవ్యస్త విభజనలిఊటుకూరు నాగార్జున





**నెల్లూరుసిటీ. మే.. 23/(విజ్ఞాన్ ప్రతినిధి ):** నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల విభజన ముసాయిదా లో జరిగిన అస్తవ్యస్త విభజన గురించి శనివారం నెల్లూరు లిమున్సిపల్ కమీషనర్ నందన్ని కలిశారు వైసీపీ యువజన నాయకుడు ఉటూకూరు నాగార్జున ఆయన తోపాటు 16 వ డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డితో కలసి అభ్యంతరాలను వ్యక్తం చేశారు వినతి పత్రం ఇచ్చి ముసాయిదా డివిజన్ల విభజన లో జరిగిన లోపాలను సరిదిద్దవలసినదిగా కోరరు.తదుపరి జరిగిన ప్రెస్ మీట్ లోమాట్లాడుతూ ఈ అన్యాయమైన డివిజన్ల విభజన గురించి మాట్లాడు తూ ఈ డివిజన్ల విభజన నిష్పాక్షికంగా జరగకుండా పూర్తిగా అధికారతెలుగు దేశం పార్టీ నాయకుల అవసరాల మేరకు జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోందని .ఎందుకంటే డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ డివిజన్ ఇందుకు ఒక ఉదాహరణ. ఇంకా 13 వ డివిజన్ తీసుకొంటే చివరికి లిశ్మశాన వాటిక కూడా కేవలం డివిజన్ కాదు నియోజకవర్గం కూడా మార్చేశారని విమర్శలు చేశారు ఇది చూస్తేనే అర్థం అవుతోంది అధికార పార్టీ మీద ఎంత వ్యతిరేకత ఉందో, వారు ఎన్నికలకు ఎంతభయపడుతున్నారో అని...మంత్రి నారాయణ ఈ రెండేళ్ల కాలంలో నెల్లూరు నగరాన్ని ఎలా గాలికి వదిలేశారో, జరగబోయే ఎన్నికల్లో ఆ వ్యతిరేకతని తప్పించుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు..ఈ విషయం లో న్యాయం జరిగేవరకు చట్టపరంగా కానీ రాజకీయంగా కానీ ఎంత వరకూ అయినా పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు..

## చీపుర పట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



శనివారం ఉదయం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మేయర్ సుజాత, కమిషనర్ నందన్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## పలు కుటుంబాలను పరామర్శించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక కోవూరు రిపోర్టర్





కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఇటీవల మరణించిన పలువురు నాయకుల కుటుంబ సభ్యులను శనివారం కోవూరు శాసనసభ్యులుశ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యం చెప్పారు.కొడవలూరు మండలం రేగడిచిలక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లావుల శ్రీనివాసులు తల్లి రమణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..నార్త్ రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొండా రవి శేఖర్ రెడ్డి తల్లి శ్రీదేవమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన గునపాటి రవీందర్ రెడ్డి గుణపాటి శకుంతలమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారి నివాసాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.విడవలూరు మండలం ముదివర్తి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు షేక్ రఫీ తల్లి హబీబా ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. హబీబా ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..ఈ పరామర్శల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపు....

పర్యవేక్షించిన కమిషనర్ తహసీల్దార్.......



**నెల్లూరు సిటీ. మే.. 23/.....విజ్ఞాన్ ప్రతినిధి.** : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 54 డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు, పెన్నా పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో శనివారం తొలగించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తాసిల్దార్ షఫీ మాలిక్, నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ రఘురాధరావు, ఏసీపీ వేణు, ఇంజనీరింగ్ విభాగం డి.ఈ రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు కంటి చూపు కోసమే విపిఆర్ నేత్ర - ఎంపీ వేమిరెడ్డి

-విపిఆర్ నేత్ర ని సద్వినియోగం చేసుకొండి
-చిరమనలో ఘనంగా మంత్రి ఆనం చే విపిఆర్ నేత్ర ప్రారంభం
-విపిఆర్ నేత్ర తోజిల్లా లో 56,495 మందికి పరీక్షలు
-ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో విపిఆర్ నేత్ర-ఎంపీ వేమిరెడ్డి
-ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక ఆత్మకూరు రిపోర్టర్





పేదలకు కంటి చూపు అందించడమే విపిఆర్ నేత్ర సంకల్పమని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని ప్రారంభించడం చాలా సంతోషదాయకమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు..శనివారం ఆత్మకూరు నియోజకవర్గం ఏ



ఎస్ పేట మండలం లోని చిరమన లో విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ స్థాయి విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా చిరమన లో వారికి కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతంపలికి ,సత్కరించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో చిరమన నుండి విపిఆర్ నేత్ర నుప్రారంభిస్తున్నామన్నారు.విపిఆర్ నేత్ర ద్వారా ఇప్పటి వరకు 56,495 మందికి కంటి పరీక్షలునిర్వహించామన్నారు..183 రోజులలో జిల్లాలోని 164 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన కంటి పరీక్షలో 32,379 మందికి కళ్ల జోళ్లు అందజేశామన్నారు...ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విపిఆర్ నేత్ర ద్వారా పేదలకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు...మొదటగా విపిఆర్ నేత్ర ను ఉదయగిరిలోప్రారంభించామన్నారు.దాదాపు 143 గ్రామాల్లో కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశామన్నారు.47000 వేల మందికి పరీక్షలు నిర్వహించి దాదాపు 27,000 మందికి కళ్ళజోళ్ళు అందజేయడం జరిగిందన్నారు.కోవూరు నియోజకవర్గంలో కూడా రెండో బస్సు తో విపిఆర్ నేత్ర ప్రారంభించామన్నారు.పదివేల మందికి పరీక్షలు నిర్వహిస్తే అందులో దాదాపు 6,500 మందికి కళ్ళజోళ్ళు అందజేశారు. విపిఆర్ నేత్ర ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు..ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విపిఆర్ నేత్ర ద్వారా అందరూ కంటి పరీక్షలుచేయించుకోవాలన్నారు.. కేవలం 20 నిమిషాల్లో కంటి పరీక్షలు పూర్తయిన వారికి కళ్ళజోళ్ళు అందజేయడం జరుగుతుందన్నారు...గ్రామాలలో అందరికి ఈ విషయాన్ని తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.... ప్రతి ఒక్కరికి కంటి చూపు చాలా ముఖ్యం అన్నారు.. చిరమన గ్రామంలో విపిఆర్ నేత్ర కార్యక్రమం ఏర్పాటు చేసిన కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కాటంరెడ్డి నరసింహారెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు...

## పరిశుభ్ర ఆరోగ్య ఉయ్యూరే లక్ష్యం





**విజ్ఞాన్ దినపత్రిక,కృష్ణా జిల్లా ప్రతినిధి ,, ఉయ్యూరు :** పుర ప్రముఖుల సహకారంతో పరిశుభ్ర ఆరోగ్యకర ఉయ్యూరు స్థాపించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉయ్యూరు కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని శనివారం మునిసిపాలిటి పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉయ్యూరు మునిసిపల్ కమీషనర్ ఎం . సుబాష్ చంద్రబోస్ స్థానిక విష్ణాలయం దగ్గర ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆ వార్డు లోని మూడు ప్రదేశములను శుభ్రం చేయడం జరిగినదని,.పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగింపు పనులు నిర్వహించారని చెప్పారు.. ప్రజల ఆరోగ్య రక్షణ మరియు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆయనతెలిపారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పట్టణాన్ని స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన మరియు అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది, దుర్గా ఎస్టేట్ కు సంబందించిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు ఆ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎరువుల విధానంపై అవగాహన

(ఫొటో– సబ్సిడీ ఎరువుల జాతీయ ఫ్రేమ్ వర్క్ అమలుపై డీలర్ల సమావేశములో మాట్లాడుతున్న ఏడీఏ సునీల్)




**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ఉయ్యూరు :** భారత ప్రభుత్వం కృష్ణాజిల్లాలో పైలట్ ప్రాతిపదికన ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ సేల్స్ అప్లికేషన్ సిస్టం ద్వారా సబ్సిడీ ఎరువుల పారదర్శకత, సమర్థవంతమైన, ఇబ్బందులు లేని పంపిణీ చేపడుతుందని వ్యవసాయశాఖ గన్నవరం ఏడి సునీల్ అన్నారు. సబ్సిడీ ఎరువుల విక్రయాల ఫ్రేమ్ వర్క్ అమలుపై ఫెర్టిలైజర్ డీలర్లతో శనివారం గండిగుంట ఆర్ఎస్కెలో నిర్వహించిన సమావేశములో ఆయన పాల్గొని జిల్లాలో పైలట్ ప్రాతిపధికన ప్రవేశ పెడుతున్న నూతన ఎరువుల విక్రయ విధానంపై అవగాహన కల్పించారు. రైతు గుర్తింపున ఐఎఫ్ఎంఎస్తో అనుసంధానం చేశారని, రైతులు వారి ఐడీ, పంట ఎంపిక వివరాలను ఉపయోగించి ఎరువులకోసం ఇండెంట్ పెట్టవచ్చున్నారు. అప్లికేషన్ లో పంటలకు అనుగుణంగా సిఫార్సుచేయబడిన ఎరువుల మోతాదులు ముందుగనే అందుబాటులో ఉంటాయని వివరించారు. ఐడీ లేని రైతులకు కూడా ఇండెంట్ పెట్టు కునే అవకాశం కల్పించబడిందని, స్టాక్ అందుబాటులో ఉన్న ఎరువుల దుఖాణాన్ని ఎంపిక చేసుకుని కావలసిన చోట కొనుగోలు చేయవచ్చున్నారు. పైలట్ ప్రాజెక్ట్ అమలు విజయవంతం అయ్యేందుకు డీలర్లు సహకరించాలని, నూతన విధానంపై రైతులకు వి స్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెఫెడ్ జిల్లా అధికారి బి మురళి , మండల వ్యవసాయ అధికారులు నిస్సీగ్రేస్, గణేశొరెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛరథం ద్వారా సామానులు

(పొటో ముదునూరులో పాత ప్లాస్టిక్ తీసుకుని స్వచ్ఛరథం ద్వారా సరుకులు అందజేత)




**వి జ్ఞా న్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతి నిధి ఉయ్యూరు :** ఇళ్లలో వృధాగా ఉన్న డ్రైవేస్ట్, ఇనుము, ప్లాస్టిక్ సీసాలు పేపర్లు వంటి ఉపయోగం లేని వస్తువులు అందచేసి స్వచ్ఛరథం ద్వారా ని త్యా వ స ర స రు కు లు తీసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శేషగిరిరావు అన్నారు. ముదునూరులో శనివారం స్వచ్ఛరథం కార్యక్రమం ప్రారంభించి పాతసామా ను తీసుకుని అందుబాటులో ఉన్న నిత్యావసర సరుకులు అందచేశారు. ఈసందర్భం గా మాట్లాడుతూ, ఇళ్లలో వృధాగా ఉన్న ప్లాస్టిక్, పేపర్లు, ఇనుము స్వచ్ఛరథంకు అం దచేసి సరుకులు తీసుకోవాలని సూచించారు. మాజీ సర్పంచ్ జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో దివ్యాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ....



**మార్కాపురం మే 23 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** మార్కాపురం పట్టణంలో సౌజన్య ఫంక్షన్ హాల్ లో అర్హులైన దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత ట్రై సైకిల్ పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి , ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత , జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు , ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ శక్తి పేరుతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు అని, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రాష్ట్రంలో 1750 మంది దివ్యాంగులకు 1700 కోట్ల రూపాయలతో ఉచిత ట్రై మోటార్ సైకిళ్ల ను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం అమలు చేసింది అని త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఈ ప్రాంతానికి త్రాగునీరు సాగునీరు అందిస్తాము అని తద్వారా ఫ్లోరైడ్ పిడిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ వల్ల వచ్చే జబ్బులను నిర్మూలించవచ్చునని అన్నారు.ఇప్పటికే ఈ ప్రాంతం మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించామని, హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ట్రై సైకిల్ తాళాలను అతిథులు అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు తమ సంతోషం వ్యక్తం చేశారు.

## మాలేపాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం....



దగదర్తి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ : దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు (చీ=×) మాలేపాటి నరేష్ మరియు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ స్వర్గీయ మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు, దగదర్తి మండల టిడిపి యువనేత మాలేపాటి లోకేష్ గార్ల ఆధ్వర్యంలో సాయంత్రం నెల్లూరులోని మాలేపాటి సుబ్బానాయుడు గ స్వగృహం వద్ద దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు వారి పంచాయితీలలోని పార్టీ స్థితిగతులను, పలు గ్రామాల సమస్యలను వివరించారుతెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కొన్ని పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ అసహనంగా ఉన్నారని, దీనిపై మన సమిష్టి కృషి ఉండాలని, అప్పుడే తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయగలమంటూ చర్చించుకున్నారుతెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎటువంటి చిన్న అన్యాయం జరిగినా ఇకపై సహించేది లేదని, దగదర్తి మండలంలోని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి ద్వారా ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మాలేపాటి కుటుంబం ఎప్పుడు దగదర్తి మండల ప్రజల సంక్షేమమే కోరుకుంటూ.. వారి సేవలో నిరంతరం ఉంటామని ఈ సందర్భంగా మాలేపాటి లోకేష్, మాలేపాటి నరేష్ పేర్కొన్నారు ఈ సమావేశంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోనంకి శివ, బి.మల్లి, పరంధామయ్య, రవి, రమేష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రాజా రెడ్డి, ముసలారెడ్డి, విశ్వనాథరెడ్డి, కృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సారథి, రామచంద్రయ్య, సుబ్బారావు, రమేష్, హరి బ్రహ్మం, పెంచలయ్య, కొండయ్య, మనోహర్, హజరత్, భాష, బషీర్, చిన్నిష, ఆసిఫ్, మహేంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు మాలేపాటి నరేష్




దగదర్తి దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు మాలేపాటి నరేష్ దగదర్తి గ్రామంలోని చింతోపు సెంటర్ వద్ద దగదర్తి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించుకున్న అనంతరం మా కుటుంబం ఎల్లప్పుడూ దగదర్తి ప్రజలకు అండగా నిలుస్తుందని మాలేపాటి నరేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మంత్రి నారాయణ తో వేమిరెడ్డి దంపతుల భేటీ



రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తో నెల్లూరు చింతారెడ్డిపాలెంలోని ఆయన నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడును వర్చువల్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించడంపై వారు సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయటం తో పాటు,మహానాడుకు సంబంధించి తీసుకోవాల్సిన నిర్ణయాలు, కార్యాచరణపై సమాలోచన చేశారు.

## ముఖ్యమంత్రి సహానిధి కొండంత అండ-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### - సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే





రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కాకుండా మానవతా దృక్పథంతో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు . శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు నెల్లూరు నగరంలోని విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి కోవూరు నియోజకవర్గంలో 24 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులుఅందజేశామన్నారు..అనారోగ్య కారణాలతో బాధపడి ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారికి మానవతా దృక్పథం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దలాగా ఆత్మ బంధువు లాగా ముఖ్యమంత్రి సహాయనిధితో సపోర్ట్ చేయడం అభినందనీయమన్నారు..కోవూరు నియోజకవర్గంలో దాదాపు 900 మందికి దాదాపు రూ. 9 కోట్ల మేర సీఎం సహాయనిది అందజేశామన్నారు.నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా 130 మందికి రూ.1.7 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు..ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర సహాయం అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నిరు పేదలకు ఆపన్నహస్తం అందజేస్తున్నారని అన్నారు.అనారోగ్యాల బారిన పడి ఆర్థికంగా ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు.పేదల పట్ల సిఎం చంద్రబాబు చేస్తున్న సహాయానికి కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.. తమకు కష్టకాలంలో ప్రభుత్వం నుండి ఈ సహాయం అందేలా కృషి చేసినందుకు వేమిరెడ్డి దంపతులకు లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## టీబీ పేషెంట్లుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భరోసా



జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్' పథకం కింద నెల్లూరు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి అదనపు పోషకాహారం (న్యూట్రీషియన్ ప్రొటీన్ ఫుడ్) అందించేందుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ , టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు..టీబీ పేషింట్లకు నిక్షయ్ పోషణ లో బాగంగా అడిషనల్ న్యూట్రీషియన్ సపోర్ట్ అందించాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి విన్నవించామన్నారు...తమ విజ్ఞప్తి పై ఎంపీ తక్షణమే సానుకూలంగా స్పందించారన్నారు... జిల్లాలో గుర్తించబడిన సుమారు 700 మంది క్షయ వ్యాధిగ్రస్తులలో, 400 మందికి 6 నెలల పాటు బలవర్ధకమైన ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాల కిట్లను (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.. ఇందులో ఈ 400 మందిలో కోవూరు నియోజకవర్గానికి చెందిన 103 మంది క్షయ వ్యాధిగ్రస్తులందరికీ పూర్తిగా (100 శాతం) తన వంతుగా ఈ పోషకాహార (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) కిట్లను అందజేస్తామని వారు తెలిపారన్నారు..ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు సోసైటీ తనవంతుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు అలాగే టిబి పేషెంట్లందరూ పూర్తి కాలం చికిత్స తీసుకుని వ్యాదిని నయం చేసుకోవాలని తెలిపారన్నారు.. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు మరియు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంత పెద్ద ఎత్తున ముందుకు రావడం పట్ల జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ భాగస్వామ్యంతోనే జిల్లాను టీబీ రహితంగా మార్చగలమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఎంపీని కలసిన వారిలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు విజయ్ కుమార్ ,శ్రావణ్ కుమార్,హరీష్ ఇతర అధికారులు ఉన్నారు..

## చీమకుర్తి టౌన్‌లోని శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాప్‌లో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు....

కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందిచిన ప్రకాశం జిల్లా ఎస్పీ.

రూ.37 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం.



**ఒంగోలు మే 23 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** క్రైమ్ నెంబర్: 80/2026 U/s 331(4) 305(a), 317(2)BNS of చీమకుర్తి పిఎస్.స్వాదీనం చేసుకున్న బంగారపు వస్తువులు.1. బంగారుబ్రాస్లేట్-1 5 సవరలు 40. గ్రాములు.2. బంగారుసాదాహారం మరియు ఒకజత సాదాకమ్మలు-7 సవర్లు,56 గ్రాములు.3. రాళ్ళతో పొదిగిన హారం మరియు ఒక జత రాళ్ల కమ్మలు - 7 సవర్లు,55 గ్రాములు.4.బంగారు సాదా చైను-1, 5సవర్లు, 40 గ్రాములు.5.బంగారు నల్ల పూసలు దండ-1, 1½ సవర్లు,12 గ్రాములు.6.బంగారు ఉంగరాలు-4 సాయిబాబా, వెంకటేశ్వరస్వామి, ూ×జ, పచ్చఉంగరాలు-30 గ్రాములు.7.బంగారు బేబీ ఉంగరాలు-2, 1 గ్రాము.8. బంగారు మహా లక్ష్మి బిళ్ళలు-9, 9 గ్రాములు.9.బంగారు చెవి చుట్టు కమ్మలు, 1 జత 1సవర ,8 గ్రాములు.10.బంగారు కాశికాయలదండ -1, 1సవర, 10 గ్రాములు.11.బంగారు ఫాన్సీచైన్ -1, 1½ సవర, 12 గ్రాములు.మొత్తం బంగారం-34 సవర్లు, 273 గ్రాములు..స్వాదీనం చేసుకున్న వెండి వస్తువులు.1. వెండిపళ్ళాలు -2, 660 గ్రాములు.2.వెండిప్లేట్ -1 75 గ్రాములు.3. వెండిగ్లాసులు -5 350గ్రాములు.4.వెండి చెంబ 200 గ్రాములు.5.వెండి గిన్నెలు-16, 290 గ్రాములు.6.వెండి చిన్న గ్లాసులు -2, 70గ్రాములు.7.వెండి పూజా సామగ్రి,200 గ్రాములు..మొత్తం వెండి 1 కేజీ,845 గ్రాములు.స్వాదీనం చేసుకున్న నగదు.రూ.5,95000/-.మొత్తం 34 సవరలు బంగారం, సుమారు 2 కేజీ ల వెండి మరియు నగదు రూ.5,95,000/- మొత్తం విలువ సుమారు రూ.37,00,000/-.ఫిర్యాది వివరములు..అద్దేపల్లి నగేష్ బాబు తండ్రి (లేట్) రత్తయ్య, వయస్సు 46 సంవత్సరాలు, కొత్తపేట బజార్, చీమకుర్తి పట్టణం మరియు మండలం.కేసు వివరములు..ఫిర్యాది చీమకుర్తి టౌన్‌లోని కొత్తపేటలో నివాసం ఉంటూ, సుమారు 1½ సంవత్సరం క్రితం చీమకుర్తి టౌన్ మెయిన్ రోడ్డులోని ఇసుకవాగు సెంటర్ వద్ద శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాప్ ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు.ది.12.05.2026న ఉదయం సుమారు 8 గంటలకు షాప్ వద్దకు వెల్లి చూడగా, రెండవ గదికి ముందు ఉన్న చెక్క తలుపుకు బిగించి ఉన్న తాళం వేసే ఇనుప గడియను లేపి ఉన్నట్లు గమనించాడు.దీంతో అనుమానం వచ్చి రెండవ గదిలోకి వెల్లి చూడగా, రెండు అలమారాల్లో ఉన్న బంగారం, వెండి, నగదును గుర్తు తెలియని దొంగలు దొంగిలించి వెళ్లిపోయినట్లు గుర్తించి, ఫిర్యాది చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినాడు.ముద్దాయిల వివరములు: 1. మిరపల్లి ప్రసాద్ తండ్రి గురవయ్య, వయస్సు 22 సంవత్సరాలు, సీతారామపురం గ్రామం మరియు మండలం, నెల్లూరు జిల్లా ప్రస్తుతం పామూరు పట్టణం.2.కుంభా సాంబయ్య తండ్రి రాములు, వయస్సు 40 సంవత్సరాలు, కులం ఎరుకుల, పెద్ద పలకలూరు గ్రామం, గుంటూరు జిల్లా .కేసు చేధించిన తీరు,.నేరస్థలంలో ఒంగోలు క్లూస్ టీం వారు సేకరించిన సాంకేతిక ఆధారాల మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, నేరస్థలం మరియు పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానం మరియు ఇతర ఆధారాలను ఉపయోగించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా.నేరస్థలంలో సేకరించిన ఆధారాలు ఆధారంగా నెల్లూరు జిల్లా, సీతారామపురం గ్రామానికి చెందిన మిరపల్లి ప్రసాద్ ఏ గురవయ్యను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించారు.ముద్దాయి ప్రసాద్ నెల్లూరు జిల్లాలోని సీతారామపురం, ప్రకాశం జిల్లాలోని టంగుటూరు, కందుకూరు టౌన్, పొదిలి, కనిగిరి మరియు శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నమోదైన 13 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కావున ముద్దాయి కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టి, ముద్దాయిల సమాచారం సేకరించారు.తేది.22.05.2026న కనిగిరి మండలంలోని నందనమారెళ్ల గ్రామ శివాలయం వద్ద పామూరు వైపు నుంచి స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న బంగారు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.అలాగే పామూరులోని ూణజజ బ్యాంకు మరియు దుత్తలూరులోని ూదీ× బ్యాంకుల్లో ముద్దాయి ప్రసాద్ డిపాజిట్ చేసిన రూ.6,00,000/- నగదులో రూ.5,000/- ఖర్చు చేయగా, మిగిలిన రూ.5,95,000/-లను ప్రసాద్‌తో విత్‌డ్రా చేయించి, మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.మోదుస్ ఆపరేండి :సదరు ముద్దాయి ప్రసాద్ భవనాలపైకి ఎక్కి, రూఫ్‌టాప్‌ల ద్వారా షాపులు మరియు ఇండ్లలోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతుంటాడు.ఇతను ఈ దిగువ తెలిపిన కేసులలో పాత నేరస్తుడు

1) Cr.Nos.47/2021 U/s 307, 448 IPC of S.R.Puram PS, 2) 94/2022 U/s 379, 457 IPC of S.R.Puram P.S., 3) 53/2022 U/s 324, 509 IPC of S.R.Puram P.S, 4) 100/2024 U/s 305(a), 331(4) BNS of Kandukur Town PS, 5) 237/22 U/s 457, 380 IPC of Kanigiri PS, 6) 316/2023 U/s 457, 380 IPC of Kanigii PS, 7) 334/2023 U/s 457, 380 IPC of Kanigiri PS, 8) 263/2023 U/s 457, 380 IPC of Podili PS, 9) 327/2023 U/s 457, 380 IPC of Podili PS, 10) 328/2023 U/s 457, 380 IPC of Podili PS, 11) 343/2024 U/s 305(a), 331(4), 62 BNS of Kasibugga PS, 12) 344/2024 U/s 305(a), 331(4) BNS of Kasibugga PS 13) 189/2024 U/s 305(a), 331(4) BNS of టంగుటూరు పి . ఎస్.ప్రకాశం జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో, ఒంగోలు డిఎస్పీ, ఆధ్వర్యంలో 1.చీమకుర్తి సీఐ 2. చీమకుర్తి ఎస్సై 3. మద్దిపాడు ఎస్సై 4. కొత్తపట్నం 5. ఒంగోలు తాలూకా ఎస్సై 6.సంతనూతలపాడు ఎస్సై మరియు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి, కేసును చేధించటం జరిగింది. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఒంగోలు డిఎస్పీ ,చీమకుర్తి సీఐ, ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్స్పెక్టర్ , సబ్ డివిజన్ ఎస్సైలు, చీమకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ.1776, హెచ్‌సీ.1003, పీసీ.1308, పీసీ.2644, పీసీ.2491, ఒంగోలు వన్‌టౌన్, పీసీ.563, పీసీ/2662, కొత్తపట్నం పియస్ , పీసీ. 2640, మద్దిపాడు , పీసీ.3525 లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్ అందచేశారు.

## సీఎం స్ఫూర్తితో జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టిద్దాం

ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సత్ఫలితాలు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ఆత్మకూరులో వివిధ శాఖల అధికారులతో మంత్రి ఆనం సుదీర్ఘ సమీక్ష

ఖరీఫ్‌కు ముందే సాగునీటి పనులు పూర్తి చేయాలి

సోమశిల ఉత్తర, దక్షిణ కాలువల పనులు

వేగవంతం చేయాలని ఆదేశం

రూ.3212 కోట్లతో ఇరిగేషన్ పనులు

-- త్వరితగతిన పూర్తి చేయాలని సూచన

జలజీవన్ మిషన్ కింద రూ.6588 కోట్ల తాగునీటి పనుల సమీక్ష

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

సీపీడబ్ల్యూఎస్, ఎన్టీఆర్ సుజల స్రవంతి స్కీములను

పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి

ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.36 కోట్ల పనులు

ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్ సిద్ధం

23 వార్డుల నుంచి 28 వార్డులుగా ఆత్మకూరు మున్సిపాలిటీ విస్తరణ

ఆత్మకూరు అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం

చేసుకోవడమే లక్ష్యం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి







ఆత్మకూరు, మే 22 : రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల పనితీరు విషయంలో నెల్లూరు జిల్లా ముందువరుసలో ఉండటం గర్వకారణమని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో పలు ప్రభుత్వ శాఖలపై మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ జిల్లాలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్ల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని, ఈ విషయంపై గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసించడం జిల్లా అధికారులందరికీ గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సీఎం ఇచ్చిన స్ఫూర్తితో జిల్లాలో అభివృద్ధిని మరింత హై స్పీడ్ పెంచాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు.సాగునీటి అంశాలపై సోమశిల, తెలుగు గంగ, నీటి పారుదల శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కాలువల మరమ్మత్తులు, కొనసాగుతున్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందే అన్ని పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని కాలువల పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సైక్లోన్ రిలీఫ్, ఎఫ్‌డీఆర్ గ్రాంట్ల కింద మంజూరైన పనులను వెంటనే వేగవంతం చేయాలని సూచించారు.సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన ఉత్తర, దక్షిణ కాలువల పనుల్లో ఉన్న ఇబ్బందులను సమీక్షించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మైనర్, మీడియం ఇరిగేషన్ కింద రూ.3212 కోట్ల వ్యయంతో 440 పనులు మంజూరయ్యాయని, వాటిలో కొన్ని పూర్తయ్యాయని, మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.త్రాగునీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ కింద రూ.6588 కోట్లతో 336 పనులు మంజూరై అమలులో ఉన్నాయని తెలిపారు. వేసవిలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సీపీడబ్ల్యూఎస్, ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల కింద ఉన్న స్కీములను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.36 కోట్లతో రహదారులు, డ్రైన్లు, అమృత్ పథకం కింద రక్షిత మంచినీటి పథకాల పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులు సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రారంభమైన మాస్టర్ ప్లాన్ ప్రక్రియను ఇప్పుడు పూర్తి స్థాయిలో రూపొందించి నోటిఫికేషన్ కూడా పూర్తయ్యిందన్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపించి భవిష్యత్ నిధులను తీసుకురావడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం 23 వార్డులు ఉన్న ఆత్మకూరు మున్సిపాలిటీని 28 వార్డులుగా విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు.ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోకుండా నిధులు సమీకరించి సమగ్రంగా ఆత్మకూరు అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం అని మంత్రి ఆనం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.


Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,